






ఇబిసి నేస్తం నిధులకు సంబంధించిన చెక్కు ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారులు

'ఇబిసి నేస్తం' నిధులు జమ

కార్పొరేషన్ 'బడ్జెట్'లో వైసిపి కీచులాట..!

నెల్లూరు కార్పొరేషన్‌ను అందంగా.. సమర్థతతో. నీతి, నిజాయితీగా పాలనసాగిస్తారని నగర ప్రజలు ముకుమ్మడిగా వైసిపికి అధికారం కట్టబెట్టారు. 54 స్థానాల్లో 54 వైసిపికి కట్టబెట్టారు. ఇప్పుడు వైసిపి చిల్లర రాజకీయంతో కార్పొరేషన్ కంపు కొడుతోంది.. 54 డివిజన్లు కార్పొరేటర్లు ముక్కలు ముక్కలుగా విడిపోయారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఆదాల ప్రభాకర్‌రెడ్డి.. రూప్‌కుమార్‌యాదవ్.. గ్రూపులుగా విడిపోయి, నగర ప్రజల బాగోగులు వదిలేసి, రాజకీయాలు చేస్తున్నారు. గురువారం జరిగిన నగర బడ్జెట్ సమావేశాన్ని..కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం రసాభాసగా సాగింది. ఏం జరుగుతుందో తెలియక పలుమార్లు సమావేశం వాయిదా పడింది..ఇలాంటి నేతలను మనం ఎన్నుకొని, కార్పొరేషన్‌కు పంపింది అని ప్రజలు ముక్కున వేలుసుకున్నారు. రాజకీయాలు పక్కన పెట్టి, నగర అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ఇలా కీచులాడుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

- ఐదు గ్రూపుల నేతలు..
- ఎవరి అజెండా వారిదే..
- మేయర్‌కు అడ్డంకులు



ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు కార్పొరేషన్‌లో గురువారం బడ్జెట్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి మూడు నెలలకోసారి సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఎందుకు నిర్వహించలేదని, మార్చిలో నిర్వహించాల్సిన కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం ఎందుకు ఆలస్యమైంది. సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు తేదీని ప్రకటించిన తరువాతే బడ్జెట్ సమావేశం నిర్వహించాలంటూ కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాసులు, మూలే విజయకుమార్‌రెడ్డి, కర్తం ప్రతాప్‌రెడ్డి, మహిళా కార్పొరేటర్ మొయిళ్ల గౌరీల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్పొరేటర్లు మేయర్ స్రవంతి జయవర్ధన్‌తో వాగ్వివాదానికి దిగారు. కొద్ది సమయంలో సమావేశ మందిరంలో సభ్యుల మధ్య గందరగోళం నెలకొంది. దీంతో మేయర్ ఖచ్చితంగా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హామీ కాదని తేదీని ప్రకటించాలని ఆ ముగ్గురు కార్పొరేటర్లు పట్టుబట్టారు. ఇదే క్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కలుగజేసుకుని సభను రాజకీయాలకు అతీతంగా నిర్వహించుకోవాల్సి ఉందని, అభివృద్ధే ప్రధాన అజెండాగా ఉండాలని మేయర్‌ను కోరారు. సహచర సభ్యులు కోరిన అంశం సబబేనని అన్నారు. సుమారు గంటన్నర పాటూ ఈ వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఒకానొక సమయంలో వాదోపవాదాలు రాజకీయ అంశాలవైపు మళ్లాయి. కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి మేయర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఏ పార్టీలో ఉన్నారో చెప్పి మేయర్ కుర్చీలో కూర్చోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి అభివృద్ధి అని పార్టీ మారిన మీరు అభివృద్ధి కోసం సమావేశం పెట్టమంటే ఎందుకు పెట్టరని బొబ్బల శ్రీనివాస యాదవ్ ప్రశ్నించారు. దీంతో మేయర్ స్రవంతి తనదైన శైలిలో స్పందించారు. అభివృద్ధి కోసం మీ డివిజన్లకు ఎప్పుడైనా మేయర్ అయిన తనను ఆహ్వానించారా అని ఎదురు ప్రశ్నించారు. మహిళ అన్న కారణంతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని, తాను ఏ పార్టీనో ప్రజలకు తెలుసునని బదులిచ్చారు. వాదోపవాదాలు జరిగిన గంటన్నర పాటూ కేవలం మేయర్ ఒక్కరే వారిని నిలువరించారు. ఓ రకంగా చెప్పాలంటే సభ మొత్తం వన్ ఉమెన్ షోగా మేయర్ వ్యవహరించారు.అనంతరం సభను 10 నిముషాల పాటూ వాయిదా వేసి డిప్యూటీ కమిషనర్‌తో మేయర్ సమావేశమయ్యారు.

24న సర్వసభ్య సమావేశం

తిరిగి ప్రారంభమైన సభను ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీనా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి బడ్జెట్ ను ప్రవేశపెట్టి అక్కడి నుంచి వెళ్లి పోయారు. కార్పొరేటర్లు సభ ఇంకా ఉందని సమావేశ మందిరంలోనే కూర్చొని ఉండగా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు బడ్జెట్ సమావేశం ముగిసిందని, బడ్జెట్ ఆమోదం పొందిందని ప్రకటించి వెళ్లిపోయారు. దీంతో కార్పొరేటర్లు ఆశ్చర్యపోయారు. మొత్తానికి మేయర్ స్రవంతి తనదైన శైలిలో సభను నిర్వహించారు. ఎక్కడా రాజకీయాల జోలికి వెళ్లకుండా సభను నిర్వహించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని వ్యతిరేకించిన పలువురు వైసిపి కార్పొరేటర్లు సభలో కొన్ని రాజకీయ వ్యాఖ్యలు చేసినా మేయర్ వాటికి తనదైన శైలిలో సమాధానం చెప్పి సభను ముగించారు. అధికారుల వద్దే సభ ముగిసిందని ప్రకటింపజేసి తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు. మేయర్‌గా స్రవంతి ఎన్నికై సుమారుగా రెండేళ్ళు కావస్తుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎప్పుడూ రాజకీయ చతురతను ప్రదర్శించలేదు మేయర్. తొలిసారిగా తన మార్కు రాజకీయం ప్రదర్శించారు. మేయర్‌కు కూడా రాజకీయాలు వంటబట్టాయే అని కొందరు కార్పొరేటర్లు చర్చించుకునేంతగా ఆమె సభను నడిపించారంటేనే అర్థమవుతుంది ఆమె సభను నిర్వహించిన తీరు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని వ్యతిరేకించిన పలువురు కార్పొరేటర్లు సభలో ఏదో చేయాలని ప్రయత్నం చేసినా అందుకు మేయర్ ఆస్కారం ఇవ్వలేదు.

కౌన్సిల్ ఆమోదం తెలిపిన బడ్జెట్

మేయర్ స్రవంతి అధ్యక్షతన 2022-23 ఆర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలు రూ.507,56,85,545/- లు , 2023-24 బడ్జెట్ అంచనాలు రూ.716,49,03,000/- ల ఆమోదం కోసం సమావేశం నిర్వహించారు. 2023-24 వార్షిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు రూ.716, 49,03,000/- లకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందని మేయర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన వివిధ స్థానిక సమస్యలను, అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మేయర్ ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, ఖలీల్ అహ్మద్, అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇన్‌ఛార్జ్ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మేయర్‌ను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లు



పోస్టు కార్డులు, వాట్సాఫ్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

'కోటంరెడ్డి' వినూత్న ప్రచారం..!

పోస్ట్ కార్డులు, వాట్సప్ మెసేజ్ ఉద్యమం

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

బారాషహీద్ దర్గా రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించాలని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వినూత్న ప్రచారం నిర్వహించారు. గురువారం స్థానిక బారాషహీద్ దర్గాలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన ముస్లిములతో కలిసి పోస్ట్‌కార్డు, వాట్సప్ మెసేజ్‌లు చేశారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో బారాషహీద్ దర్గా అభివృద్ధికి, ఆర్థిక అనుమతి మంజూరుకు నెలరోజులలో లక్ష మందితో ఫోన్ల ద్వారా, టెక్స్ మెసేజ్‌లు ద్వారా, వాట్సాప్ మెసేజ్‌ల ద్వారా, పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి ఫోన్‌కు మెసేజ్‌లు పెట్టించే మరో పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కీర్తిశేషులు ఆనం వివేకానంద రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ అనేక మంది ఈ బారాషాహీద్ దర్గాకి తమవంతు తోడ్పాటు అందించారన్నారు. గతేడాది ఆగస్టు 8వ తేదీ 15 కోట్ల రూపాయలతో బారాషహీద్ దర్గా అభివృద్ధికి ముఖ్యమంత్రి జిఒ విడుదల చేసి 9 నెలలు గడిచిన దానికి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం దురదష్టకరమన్నారు. పవిత్ర బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకమూ లేకుండా, అందమైన సుందరమైన మసీదు నిర్మాణ ఆర్థిక అనుమతి కోసం ముఖ్యమంత్రి దగ్గరనుంచి అధికారుల దాక చెప్పులు అరిగేలా తిరిగా పనులు జరగలేదని తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన 'తూమాటి'

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం జిల్లా మార్కాపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇబిసి నేస్తం రెండో విడత నిధులు మంజూరును బుధవారం బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తూమాటి మాధవరావు బుధవారం స్వాగతం పలికారు.



కలెక్టర్, ఎస్‌పి బాధ్యతల స్వీకరణ..!

మంత్రితో మర్యాదపూర్వక భేటి



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కలెక్టర్ ఎం. హరినారాయణ, ఎస్‌పి డాక్టర్. పి.తిరుమలేశ్వరరెడ్డిలు గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇరువురు అధికారులు తమ చాంబర్‌లో బాధ్యతలు తీసుకున్న వెంటనే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. వివిధ అంశాలపై ప్రత్యేకంగా భేటి అయ్యారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర పభుత్వం ఆదేశాల మేరకు ఈ రోజు కలెక్టర్‌గా బాధ్యలు స్వీకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అన్నీ వర్గాల ప్రజలకు అందించడంతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కషి చేస్తానన్నారు. జిల్లాలో ముఖ్యమైన రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ తదితర ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సమగ్రా భివద్ధికి కార్యాచరణ అమలు చేసి రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని కలెక్టర్ వివరించారు. ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోలీసులు నేర నియంత్రణకు కృషి చేయాల న్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా మార్పు చేస్తామన్నారు. కలెక్టర్‌ను జిల్లాలోని ముఖ్య అది .కారులు ప్రత్యేకంగా కలిశారు. జెసి కూర్మనాథ్, డిఆర్ఒ వెంకట నారాయణమ్మ, నుడా విసి బాపిరెడ్డితోపాటు అన్ని శాఖ అధికారుల కలిశారు. ఎస్‌పిని జిల్లాలోని అధికారులు కలిశారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ఆయాల సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఆయాలకు సంబంధించి పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రహెనాబేగం మాట్లాడుతూ స్థానిక పాఠశాలల్లో పేదవర్గాలకు చెందిన ముస్లీం మహిళలు తరగతి గదులను శుభ్రపరచడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం చేస్తూ ఆయాలుగా పిలువబడుతున్నారన్నారు. వీరికి 5 నెలలుగా వేతనాలు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. చిరు ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబ పోషణ చేస్తున్న ఈ కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల ఏ విధంగా జీవించాలని అధికారులను ప్రశ్నించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె.సి పెంచలనర్సయ్య, వెంకటరమణమ్మ, ఇందిరమ్మ, గోవిందమ్మ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఆయాలు

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేస్తోందని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు షాన్వాజ్ విమర్శించారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకొందాం" అనే నినాదంతో ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు చేపట్టాలన్న ప్రచారభేరిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని నరుకూరులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య, షాన్వాజ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతుందని విమర్శించారు. సమావేశంలో సిపిఎం నాయకులు కాల్తిరెడ్డి రమణమ్మ, సీఐటీయు జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, పచ్చా మధు, సిపిఐ నాయకులు నక్కా సూరిబాబు, కొణతం రవీంద్ర బాబు, పముజుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణ నూతన ఎస్‌ఐగా ఎస్ కె మహమ్మద్ హనీఫ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు వన్ టౌన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ హనీఫ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో గూడూరు రూరల్, నెల్లూరు క్రైమ్, పెళ్ళకూరు, చేజర్ల పోలీస్ స్టేషన్లో చేశారు. శాంతిభద్రతలకు ప్రాముఖ్యతనిస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి -కందుకూరు : బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని కందుకూరు పట్టణంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహానికి నివాళి కార్యక్రమంలో భాగంగా 12వ రోజైన బుధవారం పట్టణ ఆర్ఎంపి డాక్టర్లు యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌యంపి డాక్టర్లు యూనియన్ ప్రెసిడెంట్ సూరపోగు సహజానందం, ఉపాధ్యక్షురాలు బిరుదుల సంధ్యారాణి, ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు గాండ్లహరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, ఎఎడి అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చనమాలకోటేశ్వరరావు, డప్పు కళాకారులు తలారి నాగేశ్వరరావు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లింగసముద్రంలోని సచివాల యం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. బలిజపాలెం, రామకృష్ణపురం, జంగంరెడ్డిపాలెం, ఎస్‌టి కాలనీలలో ఇంటింటా తిరిగి వారికి వచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. రామ కృష్ణాపురంలో ఇళ్ల మీదగా వెళ్తున్న 33/11 కెవి విద్యుత్ లైన్ వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయలేదని చెప్పారు. దీంతో ఆయన స్పందిస్తు త్వరల్లోనే విద్యుత్ లైన్ తొలగింపునకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. సిమెంట్ రోడ్లు వేయాలని స్థానిక సర్పంచ్ పులి రాఘవులు సూచించారు. బలిజపాలెంలో సిమెంట్ రోడ్లు, రేషన్ కార్డులు కావాలని ఎంఎల్ఏను కోరారు. అనంతరం ఆయన సచివాలయంలో అధికారలుతో సమావేశం ఏర్పాటు చేశారు. పలు సూచనలు చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, జెడ్‌పిటిసి డాక్టర్ చెన్ను నళినిపద్మ,తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ శ్యాంబాబు,వైసిపి మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి,జెసిఎస్ మండల కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి, వైసిపి నాయకులు మాచేపల్లి మాల్యాద్రి,ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, మైలా కేశవరావు,పలు గ్రామల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఉన్నారు.




ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

జగన్‌ను వీడను.. వైసిపితోనే నా పయనం..!

వైసిపి బహిష్కరనేత 'మన్నెమాల'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తాను జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటానని, వైసిపిని వీడే ప్రశ్నలేదని ఆపార్టీ నుంచి ఇటీవల బహిష్కరణకు గురైన మన్నెమాల సుకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తరువాత రద్దుచేసుకున్నారు. వైసిపి పెద్దల సూచనల మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అనంతరం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వీరాబిమానిని. ఆయన తరువాత యువ సిఎం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగనన్నతోనే నేను నడుస్తున్నాను. నా తుదిశ్వాస విడిచేవరకు, జగనన్నతోనే నా ప్రయాణం కొనసాగిస్తాను తెలిపారు. తాను పార్టీలో పదవుల కోసం కానీ, మరే ఇతర ప్రాపకాలకు కానీ ఆశించి పని చేయలేదని, పార్టీలో అర్హతను బట్టి పదవులు వస్తాయి..పోతాయి. రాజకీయంగా తనకు జన్మనిచ్చింది. గుర్తింపు ఇచ్చింది వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం అని తాను జగనన్న సైనికుడనని అన్నారు. అలాంటి నేను వేరే ఇతర పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నానని, పార్టీ మారే ఆలోచనలో ఉన్నానని నా ప్రమేయం లేకుండా కొన్ని మీడియాలలో రావడం తనను తీవ్ర మనస్థాపం కలిగించిందన్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా కష్టాలు వచ్చినా, ప్రమాదాలు అంచు వరకు వెళ్లినా, మాట తప్పలేదని, నమ్మిన వారికోసం కార్యకర్తల కోసం, వాళ్ల బాగు కోసం మాట తప్పకుండా ఉంటానన్నారు. వైఎస్ఆర్ కుటుంబంలో చిన్న సమస్య వచ్చింది ఇది మా అంతర్గత సమస్య. దీని చక్కపెట్టడానికి ఇంట్లో పెద్దల్లా మా పార్టీ పెద్దలున్నారు. ఏదేమైనా పార్టీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి, పార్టీ నిర్ణయం ఏదైనా శిరసావహిస్తాను కానీ, ఏ సమస్య వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎన్నికల గెలుపులో కీలకంగా పనిచేస్తానన్నారు. తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకుని తప్పులు చేశానని ప్రచార మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసినప్పటికీ మౌనంగా ఉన్నాను అంటే తప్పుని అంగీకరించినట్లు కాదన్నారు. నేను, ఎంఎల్ఎ పై పోటీ చేస్తానని చెప్పడాన్ని ఖండి స్తున్నన్నారు. 2024లో జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు కోసం కృషిచేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయాలు చెప్పడానికి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన ఎందుకు రద్దు చేసుకున్నారో చెప్పలేదు.



మన్నెమాల సుకుమార్‌రెడ్డి

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది..!

ఆపార్టీ నేతలే చెప్పులతో కొట్టుకుంటున్నారు - మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాడు రామోజీరావు విలువకు కట్టుబడి, కష్టపడి అనేక సంస్థలు స్థాపించారని, అనేక మందికి ఆదర్శప్రాయుడన్నారు. వయస్సు పై బడిన ఆయనను జగన్‌మోహన్‌రెడ్డి ఇబ్బందులు గురిచేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేపర్, పరిశ్రమలు తప్ప ఏవీ ఉండకూడదన్నారు. అనేక సంస్థలను రాష్ట్రం నుంచి వెళ్లిపోయేలా చేశారన్నారు. మార్గదర్శి విషయంలో ఎవరూ ఫిర్యాదు చేయడానికి ముందుకు రాకపోయినా ప్రభుత్వమే భయ బ్రాంతులకు గురిచేసి ఇబ్బందులు పెట్టడం మంచిది కాదన్నారు. ఈనెలలో రాష్ట్రంలోనే అనేక మంది కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వాల్సి ఉండగా ఒక్క మెగా ఇంజినీర్‌కు మాత్రమే రూ.1200 కోట్లు విడుదల చేసి, మిగిలినవారిని విస్మరించారని విమర్శించారు. ఆపార్టీ సర్పంచ్‌ల సంఘం నేత చెప్పుతో కొట్టుకోవడం చూశామన్నారు. తాము ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి చివరి రోజులు వచ్చాయన్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపిపి బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు.



క్షయ వ్యాధి నివారణకు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు : క్షయ వ్యాధిని నయం చేయవచ్చని అదే సమయంలో రాకుండా నివారించొచ్చని మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ రవీంద్ర రెడ్డి సిద్దు పేర్కొన్నారు. బుధవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్య పరిబాషలో టిబిగా పిలుచుకునే క్షయ వ్యాధి వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మరణానికి కారణం అవుతున్న పది ముఖ్య కారణాల్లో టీబీ ఒకటిగా నిలుస్తుందన్నారు. టీబీ గురించి అవగాహన పెంపొందించడం కోసం ఏటా మార్చి 24న 'వరల్డ్ ట్యూబర్‌క్యూలోసిస్ డే'గా జరుపుకుంటున్నారన్నారు.

ఈ వ్యాధి ముదిరితే బ్యాక్టీరియా మందులకు లొంగదని, వరల్డ్ టీబీ డే సందర్భంగా క్షయ వ్యాధి గురించి తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు.

ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి' ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వేలాది మంది అభిమానులు, ఉపాధ్యాయులు మధ్య ఎమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేసిన...పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..గుంటూరు జిల్లా వెలగపూడి శాసన మండలి ప్రాంగణంలో ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. వేలాది మంది అభిమానులు,ఉపాధ్యాయ మిత్రులు మధ్య తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..తన పై ఎంతో నమ్మకం ఉంచి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయులు తనను గెలిపించడం ఎంతో బాధ్యతను పెంచిదన్నారు.6 సంవత్సరాల పాటు ప్రయివేటు విద్యా సంస్థలకు అండగా ఉంటూ..ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు, సజ్జల రామకష్ణ రెడ్డి, శాసన మండలి చైర్మన్ మోషేనురాజు, సీనియర్ శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఇంటింటా వైసిపి ప్రచారం

తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరులో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైసిపి నాయకులు వెలిచర్ల శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు జగనన్న ప్రభుత్వం తమకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరువలేవని ప్రజలు చెబుతున్నారని శ్రీనివాసులు గౌడ్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు వేగూరు శ్రీనివాసులు, ఊడ కిషోర్, ముసలి పరంధామయ్య, సర్వేపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా విభాగ కమిటీ కో-కన్వీనర్ ఊడ పవన్ గౌడ్, తోటపల్లిగూడూరు మండల సోషల్ మీడియా కో-కన్వీనర్ నవీన్ ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని గంగపాలెంలో సర్పంచ్ పేలపల్లి మహేష్ బాబు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంను నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి స్టికర్లు అంటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. సచివాలయం కన్వీనర్ గొర్రెపాటి చెంచురామయ్య,వైసిపి నాయకలు పర్రె కేశవులు,గొల్ల రాజు,ములగిరి శ్రీనివాసులు,మేడా తిరుమలరావు, చేరుకూరి నాగేశ్వరరావు,దేపూరి శ్రీను,ఎస్.మాల్యాద్రి ఉన్నారు.



'మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మహేష్

1 నుంచి బ్రహ్మోత్సవాలు

రాపూరు : మే 1 నుంచి 7వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, ఎంఎల్‌సి మేరిగ మురళి తెలిపారు. .బుధవారం పెంచలకోన లోని టిటిడి కల్యాణ మండపంలో వారు నెల్లూరు ఆర్‌డిఒ మాలోలతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై చర్చించారు. దేవదాయ శాఖ ఎసి శ్రీనివాసులురెడ్డి,పెంచలకోన దేవస్థానం ఈవో జనార్దన్ రెడ్డి, ఆలయ చైర్మన్ చెన్నుతిరుపాల్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్టానికి...

ప్రజాశక్తి -నెల్లూరు : నగరంలోని టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి లు నెల్లూరు రూరల్ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ల ఇంఛార్జిలతో " ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం " పై సమీక్ష నిర్వహించారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తిరిగి పునః ప్రారంభించాలని అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీలు యూనిట్ ఇంఛార్జి లు పాల్గొన్నారు.

ర్యాలీ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి బిట్రగుంట

డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 14న శుక్రవరం నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్న సమత ర్యాలీని జయప్రదం చేయాలని బోగోలు అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు భక్తుల రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరులో జరుగు సమత ర్యాలీకి కుల, మత, పార్టీలకు అతీతంగా జరుగు ర్యాలీలో జిల్లా నలుమూలల నుండి ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిపారు. బోగోలు మండలం ర్యాలీని జయప్రదం చేసేందుకు సహకరించాలని కోరారు.



రూ.50వేలు అందజేత

ప్రజాశక్తి-విడవలూరు

కామాక్షి నగర్‌కు చెందిన వాలంటీర్ ముంగర సుధారాణి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, నాయకులు ద్వారా ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వాలంటీర్ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్ట్ ద్వారా ముంగర స్ఫూర్తికు రూ.25వేలు, ముంగర వెంకట గణేష్‌కు రూ.25వేలు మొత్తం రూ.50వేలను అందజేశారు. ఈ మొత్తాన్ని విడవలూరు కెనరా బ్యాంకులో ఇద్దరు పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చేంత వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను పిల్లల తల్లికి అందజేశారు. ఈ మేరకు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

16న విద్యార్థులకు పరీక్షలు

ప్రజాశక్తి-అల్లూరు

మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి 16 ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.వి.రమణ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌డిఆర్ కాలనీ వద్ద ఉన్న పాఠశాలలో పరీక్షలు జరుగుతాయని వివరించారు. విద్యార్థినిలు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని హాజరు కావాలన్నారు.

ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి-సంగం

మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి దేవి సమేతా సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సంగమేశ్వర స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పరిమళ పుష్పాలతో అలంకరించి రథంపై కొలువు దీర్చారు. అనంతరం గ్రామ పుర వీధుల్లో భక్తుల హర హర మహాదేవ నామాల మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథోత్సవంలో పాల్గొని స్వామి అమ్మవారి నీ దర్శించుకున్నారు. రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూరు డిఎస్‌పి కోటా రెడ్డి, సిఐ రవినాయక్, ఆత్మకూరు సబ్ డివిజన్ లో ఉన్న 70 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రథోత్సవానికి కోటు దయాకర్‌రెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

యువతి కిడ్నాప్

- నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని పెదపుత్తేడు గ్రామంలో ప్రేమ వివాహం చేసుకున్న యువతిని, ఆ పెళ్లి ఇష్టం లేని ఆమె తల్లిదండ్రులు యువతి భర్త లేని సమయంలో కిడ్నాప్ చేశారు. ఈ మేరకు బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుమన్, సిబ్బంది నిందితులను అరెస్టు చేసి ఆమెను భర్తకు అప్పగించారు.

అభివృద్ధి ప్రదాతలను గెలిపించండి

ప్రజాశక్తి-కావలి

రానున్న ఎన్నికల్లో అభివృద్ధి గెలిపించుకోవాలని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరుకు బుధవారం కావలి పాఊరులో "గడప గడపకు మనప్రభుత్వం" 100వ రోజు కార్యక్రమం సందర్భంగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోదఫా, కావలిలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని 3వ దఫా గెలిపించి అభివృద్ధికి పట్టం గట్టాలని ప్రజలను కోరారు. అభివృద్ధి పనులకు జగన్ మోహనరెడ్డి దగ్గర అత్యంత చనువు కలిగిన వ్యక్తి రామిరెడ్డి ప్రతాపకుమార్‌రెడ్డి అన్నారు. అన్ని నియోజకవర్గాల కంటే కావలి నియోజకవర్గానికి రామిరెడ్డి రెండింతలుగా అభివృద్ధి నిధులు తీసుకొచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్‌ఎ మాట్లాడుతూ "గడప గడపకు మన ప్రభుత్వం" 100వ రోజు కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి

జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత ఆప్తులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అయన ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. అలాగే కావలి నియోజక వర్గంలో ఎన్నో గ్రామాలకు తాగునీరు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నకి దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి రంగానికి ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని నాడు-నేడు ద్వారా స్కూల్లో అభివృద్ధి పరిచేందుకు రూ.55వేల కోట్లు చెల్లించారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అక్కా చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, అవ్వ తాతలకు, నవరత్నాలలో చెప్పిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కావలి నియోజకవర్గం వర్గానికి రెండో కారు పంట వేసుకునేందుకు నీళ్లు సస్యశ్యామలంగా చెరువు లన్నీ నిండి ఉన్నాయన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి కావలి నియోజకవర్గని కనకపట్నం చేసేందుకు కృషి చేస్తానని సభాముఖంగా తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, ఎఎంసి చైర్మన్ ప్రసాద్ యాదవ్ వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షుడు కనమర్లపూడి నారాయణ, కావలి ఎంపిపి ఆలూరి కొండమ్మ, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, కుందుర్తి శ్రీనివాసులు, షాహుల్ హమీద్, నాయుడు రాంప్రసాద్, పోనుగోటి అనురాధ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సఫ్దర్ హష్మి జయంతి

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక సీతా పోలయ్య భవనంలో ప్రజానాట్యమండలి నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సఫ్దర్ హష్మి 69వ జయంతి వేడుకలు కళాకారులు ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, ఉపాధ్యక్షులు వేణు, రత్నయ్య, సూర్య నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు నరసయ్య, డప్పు కళాకారులు తల్లు శ్రీనివాసులు, సభ్యులు సఫ్దర్ హష్మి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ జిల్లాలో జండాపూర్‌లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచే హల్లాబోల్ వీధినాటకం ప్రదర్శించు చుండగా కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన సఫ్దర్ హష్మి ఈనాడు మన ముందు లేరన్నారు. అందుకే ఈరోజు వారిని స్మరించుకుంటున్నామన్నారని ప్రజా నాట్య మండలి నాయకులు కొనియాడారు. ఆయన ఢిల్లీలో చదువుకునే రోజుల్లో వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై వీధి నాటకాలు ద్వారా ప్రజలను చైతన్య పరచాలని నిర్ణయించుకుని వీధి నాటకం ప్రదర్శించుతుండగా 1989వ



సఫ్దర్ హష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సంవత్సరంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురయ్యాడన్నారు. ఈరోజు ప్రజానాట్య మండలి తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కళాకారులని సినీ పరిశ్రమకు అందించింది అని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ప్రజానాట్యమండలి ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు నుంచే నాటకాల్ని ప్రదర్శించి ప్రజలను చైతన్యవంతులు చేసి సమాజాన్ని మార్చే దిశగా పయనించడానికి నడుము కడుతుందన్నారు. అందుకోసం ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రజానాట్యమండలి కళాకారులను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, అఫ్రోజ్, చాన్‌బాషా, హుమాయన్, కాలేషా, ఖాదర్‌బాషా, సురేష్, మల్లికార్జున, బాబు, సురేంద్ర, రమేష్, సుభాషిణి, రత్నమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసుదేవరావు

లోపాల సర్దుబాటుకు తర్ఫీదు

ప్రజాశక్తి-ఉదయగిరి

రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలో జెవికె కిట్లను అందించడంలో జిల్లా స్పెషల్ అబ్జర్వర్, జిల్లా, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఉన్న లోపాలను సరిదిద్దే విధంగా కమిటీలకు తర్ఫీదు విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, ప్లానింగ్ అధికారి సిహెచ్ వాసుదేవరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విద్యావనల కేంద్రంలో మాట్లాడుతూ విద్యా సంక్షేమ కార్యక్రమాల తనిఖీల్లో భాగంగా సీతారాంపురం, ఉదయగిరి మండలాలను తనిఖీ చేయడం జరిగినదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యా ఉన్నతికి పాఠశాలలలో కల్పిస్తున్న మౌలిక వసతులు, అదనపు తరగతుల నిర్మాణం, ముఖ్యంగా జగనన్న విద్యా కానుక ఈ జగనన్న విద్యా కానుకలో 8 రకాల వస్తువులతో విద్యార్థుల విద్యా భారాన్ని తల్లిదండ్రులపై లేకుండా విద్యా సంవత్సరం మొదటిలోనే జగనన్న విద్యా కానుక ప్రతి పిల్లవానికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూడు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న జగనన్న విద్యా కానుక ఆధునిక హంగులతో ప్రతి పిల్లవాడికి జెవికె కిట్లను అందజేసి ముఖంలో చిరునవ్వు చూడాలని తెలియజేశారు. జెవికె 4లో సరైన సైజులలో బూట్లను అందజేయడానికి గ్రిడ్ పేపర్ ద్వారా తీసుకున్న పాదాల కొలతల వ్యత్యాసాలను స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు జగనన్న విద్యా కానుక కిట్స్ వస్తువులపై ఆనందం వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ జి సుధీర్ బాబు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కె.పెంచలయ్య, ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష



మాట్లాడుతున్న శంకర్‌నారాయణ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ నారాయణ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలను 3500మందిని పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రస్తుతం మండలంలో 1400మంది కూలీలు పని చేస్తున్నారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.250 నుండి రూ.272 వరకు పెంచారని కూలీలకు సగటున రూ.250 తగ్గకుండా పనిచేయించాలని, ఆధార్ సమస్యలు పరిష్కరించేందుకు ఆధార్ సెంటర్‌లో సీడింగ్ చేయించాలన్నారు. కొన్ని పనుల మంజూరు నిమిత్తం కలెక్టర్‌కు పంపియున్నామని త్వరలో వస్తాయన్నారు. కొలతలు మేట్ ద్వారా చూసుకోవాలని, గతంలో 8 రోజుల వరకు మస్టర్లు ఫీడ్ చేసే వాళ్లమని, ప్రస్తుతం మూడు రోజుల్లో మస్టర్లు పూర్తి చేయాలన్నారు. వేసవిలో అన్ని గ్రామ పంచాయతీలలో తగినన్ని పనులకు అంచనాలు తయారు చేయాలన్నారు. కూలీలు పనిదగ్గర సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, ఎపిఒ సునీల్ కుమార్, ఈసీలు, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రూ.272 కల్పించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉపాధి కూలీకి రూ.272 అందేలా పనులు కల్పించాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ నెల నుండి ఉపాధి రోజువారి వేతనాన్ని రూ.257 నుండి రూ.272లకు పెంచిన విషయాలను ఉపాధి కూలీలకు వివరించి కొలతల ప్రకారం పనిచేసి ఎక్కువ వేతనం పొందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామసభలలో ప్రతిపాదించబడిన పనులన్నీటికి త్వరితగతిన అంచనాలు రూపొందించి ఆ పనులను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పనులు ఉదయము ఆరు గంటలకు ప్రారంభించి 11 గంటల లోపు పూర్తిచేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎపిఎం శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం సమగ్ర శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. నాడు-నేడు పనులలో సిమెంట్, ఇసుక, ఇటుకలలో నాణ్యత లేదని పిర్యాదులు రావడంతో స్కూల్ బిల్డింగ్ పనులు పరిశీలించామన్నారు. గాలిబుడగలు ఉన్న సిమెంట్, బొగ్గేరు ఇసుక, గోడలకు, స్లాబుకు వాడరాదన్నారు. వీటిపై సమగ్ర నివేదికను అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి, డిఇఒకు అందజేస్తామన్నారు. సిమెంట్, ఇటుకలను ల్యాబ్‌కు



నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న అధికారులు

పంపుతామన్నారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయురాలు, ఏఈ అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, తదితరులు ఉన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం నాగులవరం గ్రామస్తులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్ ఆధ్వర్యంలో బుధవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి రూ.15వేల విలువ చేసే నిత్యావసర వస్తువులు ఎస్ఐ ఆదిలక్ష్మి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆదిలక్ష్మి మాట్లాడుతూ సతీష్ నాయుడు ఇలాంటి అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీయమన్నారు. రెండు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేయడం సామాన్యమైన విసయంకాదని సతీష్‌నాయుడు లాంటి వారు సమాజానికి చాలా అవసరమన్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం నిర్వాహకురాలు కే భవాని, రాష్ట్ర



గిరిజన జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, కనకయ్య, పీట్ల ప్రత్యూష్, తదితరులు పోల్గొన్నారు.

సంగమేశ్వరాలయంలో ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-సంగం

స్థానిక శ్రీ కామాక్షిదేవి సమేతా సంగమేశ్వరాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో ఈవో ప్రసాద్, అర్చకులు ఎంఎల్‌ఎకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆలయ విశిష్టత గురించి ఎంఎల్‌ఎకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సంగమేశ్వరాలయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీంద్ర బాబు, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, రామారావు, రమేష్, జనార్ధన్, అనీల్ పాల్గొన్నారు.


పలుచోట్ల 'గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రజాశక్తి-మర్రిపాడు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పొంగూరులో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ పశువైద్య సంచార వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం తరపున పథకాల వివరాలను బుక్లెట్ రూపంలో అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నింటికీ నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపుతామన్నారు. గతంలో ప్రతి ఇంటికి వాలంటీర్లు తిరిగి వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారన్నారు. చిన్నచిన్న సమస్యలు మిగిలి ఉన్నాయని, వాటన్నింటిని నమోదు చేసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, నాలుగు నెలల్లో వాటి పరిస్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఇన్పుట్ సబ్సిడీలు, విత్తనాలు, ఎరువులు అన్ని సకాలంలో అందుతున్నాయని, ఈ క్రాప్ నమోదు. ద్వారా రైతులకు మరింత మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, బూదవాడ సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, సోమల మాధవరెడ్డి, గంగినేని రవీంద్రబాబు, సోషల్ మీడియా శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-విడవలూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బుధవారం విడవలూరు సచివాలయం 1, కామాక్షి నగర్ తదితర ప్రాంతాలలోని అన్ని గృహాలకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే, కొంతమంది టిడిపి నాయకులు బుచ్చిరెడ్డిపాలెం నుంచి డ్రైవర్ తరలిస్తున్నారని లేనిపోని బురద చల్లడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇకనైనా చేసిన అభివద్ధి గురించి మాట్లాడడం పోయి బురద అల్లుడు రాజకీయాలు మానుకోవాలని ఘాటైన సమాధానమిచ్చారు. డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం అనేక లేఅవుట్లు వేసి వాటిని అభివృద్ధి చేసే దిశగా లేఔట్లకు గ్రావెల్ ప్రభుత్వ అనుమతితో తోలుతుంటే బురద జల్లే రాజకీయాలు మానుకోవాలని అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరిగిందో చెప్పడానికి ఎక్కడికైనా వస్తామని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, కోటంరెడ్డి నవీన్ రెడ్డి, అచ్యుత రెడ్డి, కొండూరు వెంకటసుబ్బారెడ్డి, రామిరెడ్డి విజయ భానురెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలంతా తాము జగనన్న వెంటనే ఉన్నామని చెబుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నరసాపురం ఎస్‌సి కాలనీ 6వ వార్డు టెంకాయ తోపు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ 8296082960 నెంబరుకు మిస్డ్‌కాల్ ఇచ్చి తమ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సర్ధార్, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, షేక్ మహబూబ్‌బాషా, మొలబంటి రాజశేఖర్, పొడమేకల పెంచలయ్య, నాయకులు సయ్యద్ జమీర్‌బాషా, తోకల వెంకటేశ్వర్లు, పూసల వెంకటరమణ, కొప్పోలు చిన్నపరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని అప్పసముద్రం పంచాయతీ దాసరపల్లి గ్రామంలో బుధవారం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి, జడ్పుర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి 'మా నమ్మకం నువ్వే జగన్' కరపత్రాలను పంపిణీ చేసి, జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ ఫలాలపై అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం ప్రజామద్దతు పుస్తకంలోని ప్రశ్నలను అడిగి ప్రత్యేకమైన పీపుల్స్ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల అనుమతితో జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను తలుపులు సెల్ ఫోన్లపై అతికించి ప్రజలు జగనన్నకు తమ మద్దతును తెలిపేందుకు 82960-82960 నంబరుకు మిస్డ్‌కాల్ ఇప్పించారు. అనంతరం 2024 ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్, మొహిద్దిన్, ఎంపిటిసి సుభాహన్, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరి హరి, మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిబోయిన శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ (చేజర్ల) : పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అభాగ్యుల జీవితాల్లో వెలుగు నింపిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మరో దఫా ముఖ్యమంత్రిని చేసుకుందామని చేజర్ల సచివాలయ కన్వీనర్ పాలకొండ రత్నారెడ్డి బుధవారం పిలుపునిచ్చారు. చేజర్ల సచివాలాయ వాలంటీర్ల, గృహసారథులతో కలిసి ఆయన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో చేజర్ల మండల వైసిపి కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ పూనూరు గంగాధర్ రెడ్డి సూచనలతో సచివాలయ పరిధిలో ముమ్మరంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళుతున్నామని తెలియజేశారు. కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలన్నీ అందించిన ఘనత యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని రత్నారెడ్డి తెలియజేస్తూ ప్రతి గృహసారథి, వాలంటీరు విధిగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గృహసారథులు, వాలంటీర్లు ఉన్నారు.